

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 26-10-2025 | పేజీలు: 16



# కొలారి వంతెన వద్ద రెండు వైపులా గుంతల మయం

- నిద్రావస్థలోఆర్-బి శాఖ
- ఇంతకీ అధికారులు ఎం చేస్తున్నారు.
- ప్రమాదాలకు నిలయం ఐన వంతెన ప్రాంతం.



9లో

# ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- పలు మోసపూరితమైన ఏపీకె ఫైల్స్ వాట్సాప్ లో చక్కర్లు
- సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే 1930 కి సంప్రదించాలి
- ఆర్థిక నేరాలలో గోల్డెన్ హావర్ ముఖ్యమైనది
- ప్రజలకు అప్రమత్తత నే ప్రధాన అస్త్రం
- నకిలీ అప్లికేషన్ల ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే ఆస్కారం
- సైబర్ క్రైమ్ లో వీఐపీల ఫేక్ ప్రొఫైల్స్ తో మోసం, జాబ్ ఫ్రా డ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రెండ్ చలామణిలో ఉన్న నేరాలు
- ఈవారం 29 ఫిర్యాదుల స్వీకరణ

7లో





# మద్యం వ్యాపారుల సిండికేట్

- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- టెండరు దక్కించుకునేందు వ్యూహం
- గ్రూపుల ఏర్పాటు, టెండరు వేసేందుకు చర్యలు
- ముందస్తు ఒప్పందాలు చేసి పెట్టుబడులు పెడుతున్న వైనం

9లో

## రూ 2 లక్షల లంచం తీసుకుం టూ ఏసిబికి చిక్కిన జిల్లా సహాకార అధికారి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికా రులు ఓ జిల్లా అధికారిని లం చం తీసుకుంటూ పట్టుకున్నా రు. జిల్లా సహకార శాఖ అధి కారి రాథోడ్ బిక్కు నాయక్ తన నివాసం మంచిర్యాల జి ల్లా కేంద్రంలోని ఇక్బాల్ అహ్మ ద్ నగర్ లో రెండు లక్షల రూ పాయలు లంచం స్వీక రిస్తుం డగా ఏసీబీ బృందం చేతికి చి క్కారు.ఒక సస్పెండ్ అయిన ఉద్యోగికి పెరిగిన వేతనాలు మంజూరు చేసే క్రమంలో మొ త్తం రూ 7 లక్షలు లంచం డి మాండ్ చేసిన బిక్కు నాయక్, తొలి విడతగా రూ 2 లక్షలు తీ సుకునే సమయంలో వల పన్ని ఏసిబి అధికారులు పట్టుకున్నా రు. బాధితుడు ఏసీబీని ఆశ్ర యించడంతో, ముందస్తు ప్ర ణాళిక ప్రకారం వల పన్నిన ఏ సీబీ అధికారులు ఆయనను రంగే హస్తంగా అరెస్ట్ చేశారు. ప్రస్తుతం మంచిర్యాల కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏసీబీ అధికా రులు దర్యాప్తు కొన సాగిస్తు న్నారు. బోథ్ అసెంబ్లీ నియోజ కవర్గం కు చెందిన బిక్కు నా యక్ గతంలో సహాకార అధి కారి గా ఆదిలాబాద్ జిల్లాలో కూడా పనిచేశారు.

## 42శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని నిరసన దీక్ష

**మంచిర్యాల, 25, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్ లో శనివారం స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశానికి ప్రధానిని బిసిని చేసినమని గొప్పగా చెప్పు కుంటున్న బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ బీసీ ఆకాంక్షలు బీసీల ప్రజాసామికవాటకై ఉద్యమ ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పెడచెవిన పెట్టడం బాధాకరమన్నారు. ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు ఈరోజు డబ్ల్యూ ఎస్ పేరుతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను ఐదు రోజుల్లో రాజ్యాంగ సవరణ చేసి 10 శాతం రిజర్వేషన్ కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షపాతాన్ని చెప్పుకుంటున్న ప్రభుత్వం బీసీల న్యాయమైన వాటికై రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి బీసీల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నామన్నారు. లేని పక్షంలో బిజెపి ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు ఎండగట్టి బీసీ సమాజం ముందు బిజెపిని దోషుగా నిలబడతామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్,



సీనియర్ నాయకులు కర్ణ శ్రీధర్,రాష్ట్ర నాయకులు గజ్జల వెంకటయ్య, శాకాపురి భీమ్సేన్,పంపరి వేణుగోపాల్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేనెలా నరసయ్య, పద్మశాలి జిల్లా అధ్యక్షుడు చెలగాని సుదర్శన్, శెట్టిపల్లి గట్టయ్య, కీర్తి బిక్షపతి, ధర్మాజీ మల్లేష్ ,సందనవేని మల్లేష్,చెలిమెల అంజయ్య, గక్కుల సంతోష్, గుమ్ముల లింగయ్య, గాండ్ల రాజకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ జిల్లా అధ్యక్షుల ఎంపికలో... మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాంపల్లి సమ్మయ్య కు ప్రాధాన్యత కల్పించాలి

**మంచిర్యాల, 25,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా ఐఎన్ టియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ సమావేశం శనివారం కేంద్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఐఎన్టీయూసీ జెట్టి శంకర్ రావు నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, బి. జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్ ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ సారధ్యంలో, కాంపల్లి సమ్మయ్య గత దశాబ్దకా లంగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, ఐఎన్టీయూసీ యూనియన్లో క్రియాశీలంగా కొనసాగుతూ, ప్రజలకు, కార్మికులకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. బూత్ స్థాయి నుండి మండల, బ్లాక్ స్థాయి వరకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కాంపల్లి సమ్మయ్య జిల్లా ప్రజల్లో పట్టు కలిగిన, అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడిగా మంచి పేరును సంపాదించారని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి,



బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి ఆయనను ప్రతిపాదించాలని ఏఐసీసీ పరిశీలకులను కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు హెచ్ భీమ్ రావు, కలవేణి శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, కేంద్ర నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చాట్ల అశోక్, లేగల శ్రీనివాస్, ఆర్. గోపాల్ రెడ్డి, జీవన్ రావు, మనోజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత స్వచ్ఛంద సేవ సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**కాసిపేట అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** సోమగూడెం కె గ్రామం ట్యాంక్ బస్తీ కి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చెన్నూరి చిన్నక్క కు శనివారం చేయూత స్వచ్ఛంద సేవ సమితి తరుపున నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అని చేయూత స్వచ్ఛంద సేవ సమితి సంస్థ వారు తెలిపారు సంస్థ ఏర్పాటు చేసినా రెండు సంవత్సరాల వ్యవధిలో ఇది 26 వ కార్యక్రమం అని నిర్వాహకులు తెలిపారు చేయూత స్వచ్ఛంద సేవ సమితి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాలలో చలికాలం లో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ గిరిజన పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పలకలు ఆర్థిక సహాయం అందజేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు మన్ననల కోసం కాకుండా మన వంతు సేవ చేయాలని సేవాభా వంతో చేయూతనివ్వడం విశేషం ఈ కార్య క్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఆడెపు రవి, ప్రధాన కార్యదర్శి అంకం రాయమల్లు,ఉపాధ్యక్షుడు భుక్య ప్రవీణ్ నాయక్, సమితి సభ్యులు పడాల కిష్టయ్య, కిషన్, సిద్ధార్థ, ఆంజనేయులు, బండి గణేష్ తదితరులు పాల్గొన్నారు





## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

**మంచిర్యాల, 25,అక్టోబర్ ( ప్రజాజ్యోతి ):** ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు మంచిర్యాల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో 129.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ పనులు



**మంచిర్యాల, 25, అక్టోబర్ ( ప్రజాజ్యోతి ):** మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల శ్రీ లక్ష్మీ కాలనీ మున్సిపల్ పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ పనులు వేగవంతం చేశారు. పార్కులో పిచ్చి మొక్కలు, అస్తవ్యస్తమైన వాకింగ్ ట్రాక్ విషయంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సహకారంతో మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి సునీతా కిషన్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది పార్క్ పనులను నిర్వహించారు.

## లంచం తీసుకుంటూ.... ఏసీబీ వలలో జిల్లా సహకార అధికారి



**మంచిర్యాల, 25, అక్టోబర్ ( ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబి) అధికారులు ఓ జిల్లా అధికారిని లంచం తీసుకుంటూ పట్టుకున్నారు. జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ తన నివాసం లో శనివారం మంచిర్యాల కేంద్రంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లో రెండు లక్షల రూపాయలు లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ బృందం చేతికి చిక్కారు.ఏ సిబి అధికారుల వివరాల ప్రకారం, సస్పెండ్ అయిన ఉద్యోగికి పెరిగిన వేతనాలు మంజూరు చేసే క్రమంలో మొత్తం 7 లక్షల లంచం డిమాండ్ చేసిన బిక్కు నాయక్, తొలి విడతగా 2 లక్షలు తీసుకునే సమయంలో వలపన్ని పట్టుబడ్డారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం వల పన్నిన ఏసీబీ అధికారులు ఆయనను రంగే హస్తంగా అరెస్ట్ చేశారు. ప్రస్తుతం మంచిర్యాల కలెక్టరేట్‌లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్లు సిబ్బందికి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వైద్య ఆరోగ్య కార్యక్రమాల పైన అవగహన



**మంచిర్యాల, 25, అక్టోబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం నమోదు అయిన ఆసుపత్రులలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు సిబ్బందికి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వైద్య ఆరోగ్య కార్యక్రమాల పైన శనివారం అవ గహన, ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులు అన్నియు ల్యాబ్లు స్కానింగ్ కేంద్రంలో డెంటల్ ఆస్పత్రులు నర్సింగ్ హోమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఆయుష్ ఆసుపత్రులు అన్నీ కూడా ఆరోగ్య కార్యక్రమాలు అందిస్తున్నందున ప్రజలకు సేవలు అందిస్తున్నందున వారి వివరాలను వారి ఆసుపత్రికి వచ్చిన వాటిని నమోదు చేయడానికి అవగాహన కార్యక్రమం ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమాలు రోజువారీగా వచ్చి రోగుల వివరాలు,వారికి చేసే పరీక్షలు చికిత్సలు అన్ని కూడా నమోదు చేయడము, హెచ్ఐఎంఎస్ కార్యక్రమాన్ని, డెలివరీ అయిన వారి వివరాలను నమోదు చేయడం పైన శిక్షణ ఇవ్వడం జరిగినదన్నారు. ముఖ్యంగా రోజువారిగా రోజు నమోదు అయ్యే రోగుల వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడము వారి వివరములను టోటల్ గా నమోదు చేయడం ద్వారా రోగుల వివరములు జరుగుతుందన్నారు. కావున ఆసుపత్రులన్న జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం ద్వారా చెప్పే విషయాలను తూచా తప్పకుండా పాటించి నమోదు చేయాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ ప్రసాద్, డాక్టర్ సుధాకర్, నాయక్ ప్రశాంతి, డిపిఓ ప్రవళిక, భాగ్య డీడీఎంలు చారి, కాంతారావు, ఎస్ ఓ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు సుమన్ ఎపిడి మాలి 100 మంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. నీలిమ హెచ్ఐవి ఎయిడ్స్ జిల్లా కోఆర్డినేటర్ వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో ప్రజెంటేషన్ చేశారు.

# భవిత సెంటర్లో విద్యార్థులను చేర్పించండి.. ఐ ఈ ఆర్ పి సంధ్యారాణి.




**చింతలమానేపల్లి:అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల మండలకేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల (పాత పోలిస్ స్టేషన్)భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు (దివ్యాంగుల) గల పిల్లలకు సంబందించిన స్కూల్ కలదు. 5సంవత్సరాలనుండి 18 సంవత్సరాల లోపు పిల్లలకు చదువుతో పాటు ఫిజియోథెరపీ చేయించబడును. సదరం క్యాంపు లకు స్కూల్ తరుపున మేము తీసుకోని వెళ్తామని, పిల్లలకు ఏ సామాగ్రి అవసరమో అలింకో ALIMCO)క్యాంపు ద్వారా ఇప్పించడం జరుగుతుంది.ఈ పాఠశాలకి పిల్లలను పంపించే తల్లిదండ్రుల,పిల్లల జాయింట్ అకౌంట్ కి,ఒక సంవత్సరానికి గాను, టాన్స్పోర్ట్ అలవెన్స్5000/-?, బాలికలకు అధనంగా2000/-?, ఎస్కార్ట్, అలవెన్స్ ( మల్టీపుల్ దిజబులిటీ)5000/-?, కంటిచూపు లోపం ఉన్నవారికి 600/-? కూడా ఇవ్వడం జరుగుతుంది కావున మన చింతలమనేపల్లి మండలం లో గల పిల్లలను ఈ పాఠశాల లో చేర్పించండి, పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని, మనకు అందుబాటులో ఉన్న పిల్లలను భవిత సెంటర్ లో చేర్పించండి.పిల్లల భవిష్యత్తు కై ఈ సదావకాశం కల్పించుటకు విద్యాధికులు, యువకులు, ప్రజలు తమవంతుసహకరించాలని, వారికి మనవంతుగా ఈ సహాయం చేయండి అని చింతల మానేపల్లి మండల ఐ ఈఆర్పి -సంధ్యారాణి ప్రకటనలో తెలిపారు. 8186845259, మొబైల్ నంబరను సంప్రదించగలరు.

# సిర్పూర్(టి)ప్రభుత్వ ఆసుపత్రికి మందులు పంపిణీ చేసిన సిడిఎస్ ఇన్చార్జి వేణు







ఆసుపత్రి సుప్రిండెంట్ డాక్టర్ జోగేందర్

**సిర్పూర్(టి), అక్టోబర్ 25 ప్రజా జ్యోతి (ప్రతినిధి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి మందుల పంపిణీ లో జాప్యం అనే శీర్షిక ప్రజా జ్యోతి న్యూస్ లో వెలువడడంతో వార్తకు స్పందించిన (సిడిఎస్) సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఇన్చార్జి వేణు సిర్పూర్ (టి) ప్రభుత్వ సమాజిక ఆసుపత్రికి అధిక మొత్తంలో ఆరు నెలలకు సరిపడా మందులు పంపిణీ చేశారని ఆసుపత్రి సుప్రిండెంట్ డాక్టర్ జోగేందర్ తెలిపారు. మందులు అధిక మొత్తంలో వచ్చాయి గాని ఓఆర్ఎస్ ప్యాకెట్ల కొరతా ఉందని సిబ్బంది తెలి పారు. ఓఆర్ఎస్ పాకెట్లు కూడా పంపిణీ పేషెంట్లకు ఇబ్బంది ఉండదని అన్నారు. ఇదేవిధంగా స్పందించి ఓఆర్ఎస్ పాకిట్లు కూడా పంపిణీ చేయాలని మం దులు ఇచ్చే సిబ్బంది అన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో ఆస్పత్రి సుప్రీండెం ట్ డాక్టర్ జోగేంద్ర మాట్లాడుతూ! సిర్పూర్ (టి) ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి సిడిఎస్ సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ అధికారి అధిక మోతాదులో ఆరు నెలలకు సరిపడా మందులు పంపిణీ చేశారని అన్నారు.ప్రతి సారి ఇదేవిధంగా మందుల పంపి ణీలో జాప్యం చెయ్యకుండా వెం టనే సిడిఎస్ అధికారి వేణు స్పందించాలని కోరారు.

# భవిత సెంటర్లో విద్యార్థులను చేర్పించండి.. విద్యాధికారి సంధ్యారాణి

**చింతలమానేపల్లి:అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలకేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల (పాత పోలిస్ స్టేషన్)భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు(దివ్యాంగుల) గల పిల్లలకు సంబందించిన స్కూల్ కలదు. 5సంవత్సరాలనుండి 18 సంవత్సరాల లోపు పిల్లలకు చదువుతో పాటు ఫిజియోథెరపీ చేయించబడును. సదరం క్యాంపు లకు స్కూల్ తరుపున మేము తీసుకోని వెళ్తామని, పిల్లలకు ఏ సామాగ్రి అవసరమో అలింకో (ALIMCO)క్యాంపు ద్వారా ఇప్పించడం జరుగుతుంది.ఈ పాఠశాలకి పిల్లలను పంపించే తల్లిదండ్రుల, పిల్లల జాయింట్ అకౌంట్ కి,ఒక సంవత్సరానికిగాను, టాన్స్పోర్ట్ అలవెన్స్5000/-?, బాలికలకు అధనంగా 2000/-?, ఎస్కార్ట్, అలవెన్స్ ( మల్టీపుల్ దిజబులిటీ)5000/-?, కంటిచూపు లోపం ఉన్నవారికి 600/-? కూడా ఇవ్వడం జరుగుతుంది కావున మన చింతలమనేపల్లి మండలంలో గల పిల్లలను ఈ పాఠశాల లో చేర్పించండి, పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని, మనకు అందుబాటులో ఉన్న పిల్లలను భవిత సెంటర్ లో చేర్పించండి.పిల్లల భవిష్యత్తు కై ఈ సదావకాశం కల్పించుటకు విద్యాధికులు, యువకులు, ప్రజలు తమవంతుసహకరించాలని, వారికి మనవంతుగా ఈ సహాయం చేయండి అని చింతల మానేపల్లి మండలవిద్యాధికారి, ఐఈఆర్పి -సంధ్యారాణి ప్రకటనలో తెలిపారు. 8186845259,మొబైల్ నంబరను సంప్రదించగలరు.

# భార్యపై అనుమానంతో కత్తెరతో దాడి చేసిన భర్త.

**జన్నారం, అక్టోబర్25(ప్రజాజ్యోతి):** భార్యపై అనుమానంతో భర్త బీడీ కత్తెరతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన మండలంలోని చింతగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన కోట అనిత జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామానికి చెందిన సూర అశోకుతో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికి ఒక కుమారుడు పుట్టగా ప్రస్తుతం ఆ అబ్బాయి వయసు 3 సంవత్సరాలు.గత రెండు సంవత్సరాలు గా భార్య భర్తల గొడవలతో చింతగూడ గ్రామంలోనే ఉంటుంది. ఆమెపై అనుమానంతో శనివారం రోజున చింతగూడ గ్రామానికి వచ్చి ఇంట్లో ఉన్న బీడీ కత్తెరతో భార్య మెడ భాగంలో తలపై పొడిచి తీవ్రంగా గాయపరిచి హాత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.





## ఎమ్మెల్యే పీఎస్సార్ త్వరగా కోలుకోవాలని పాదయాత్ర.

**లక్షెట్టిపేట, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి) :** ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి, త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో పాల్గొనాలని ఆశిస్తూ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లికార్జున్ శనివారం సూరారం గ్రామం నుండి దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. కాలినడక వెళ్లి సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెటిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కాలినడకన వెళుతున్న మల్లికార్జున్ ను ఘనంగా స్వాగతించి, పూలమాలలు వేసి ఆయన వెంట పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి ప్రజాసేవ లోకి రావాలని కోరుతూ కాలి నడకన వెళుతున్న మల్లికార్జున్ ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, మాజీ వైఎస్ ఎంపీపీ పెండెం రాజు, మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ షేక్ అలీ, కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి తిరుపతి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న ఎ4 మద్యం దుకాణాల కేటాయింపు

**నస్పూర్,అక్టోబర్ 25, ప్రజా జ్యోతి :** నూతన మద్యం పాలసీ విధానం 2025-27 లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల పి. వి. ఆర్. గార్డెన్స్ లో ఎ4 మద్యం దుకాణాలకు కేటాయింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు/ అధికృత వ్యక్తులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** నాగుల చవితి పర్వ దినాన్ని పురస్కరించుకుని రామకృష్ణాపూర్ పట్టణంలో పలు ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో మహిళలు పుట్టకలుగుల్లో పాలు పోసి నాగ దేవతను ఆరాధించారు. పుట్టలపై పసుపు, కుంకుమ, పుష్పాలతో ముత్యాల ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. ఉదయం వేకువ జామునుండే భక్తులు తండోప తండాలుగా చేరి నాగులమ్మ పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగులమ్మ పుట్టల వద్ద ప్రసాదంగా పాలు, సమర్పించి, భక్తి భావంతో నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్తీక మాసంలో నాగదేవతకు పూజలు చేస్తే పుణ్యఫలం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు. గణేష్ నగర్ శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద పూజారి సాయి వరుణ్ ఆధ్వర్యంలో జంట నాగుల విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారి మాట్లాడుతూ నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్న ఆచారం అని, ఈ పూజల వల్ల సకల దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు.



## జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 25 ప్రజా జ్యోతి:** జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహసిల్దార్లు, సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. మండలాల వారీగా కాడాస్ట్రాల్ మ్యాప్ లను నిర్వహించాలని, ప్రభుత్వం ఇచ్చిన నమూనా 1 నుంచి 6 వరకు సిద్ధం చేయాలని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ మొదట ప్రభుత్వ భూమిని సర్వే చేస్తారని తెలిపారు. ఇనాం, అసైన్డ్, లావుని పట్టా ఇతర ప్రభుత్వ భూములను నిర్ధారించాలని, అటవీ భూములను సర్వే నుంచి మినహాయించాలని తెలిపారు. 6 మండలాల్లో పైలట్ సర్వే, 9 మండలాలలో 9 ప్రభుత్వ సర్వేయర్లు, ప్రతి మండలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్ల 6 మంది సభ్యుల బృందం తమ పరిధిలోని గ్రామాలలో ఖచ్చితమైన సర్వే చేయాలని తెలిపారు. అనధికారిక నిర్మాణాలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని తెలిపారు. సర్వేకు అవసరమైన సామాగ్రి సమకూర్చడంజరుగుతుందని, ముందుగా గ్రామాలలో సర్వే పూర్తి చేసిన తర్వాత సెమి అర్బన్, అర్బన్ ప్రాంతాలలో



నిర్వహించాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. 2002, 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ %ఎా% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %దీ% లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %జ% లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %ణ% లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశల వారీగా సమర్థవంతంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, స్త్రీ వైద్య నిపుణులతో సమీక్ష




**మంచిర్యాల, 25, అక్టోబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, స్త్రీ వైద్య నిపుణులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ రవి ప్రసాద్, ఐఎంఏ సభ్యులు డాక్టర్ ఎగ్న శ్రీనివాస్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సెక్రటరీ బృందము, సీనియర్ వైద్యులు, ఫిజీషియన్లు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేడు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం గా నమోదు చేసుకున్న ఆసుపత్రులలో రోజువారీగా అందిస్తున్న వైద్య సేవలను నమోదు చేయడం ప్రతి ఆసుపత్రిలో శిక్షణ పొందిన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకొనడము, వారి ద్వారా రోజూ వారిగా బైక్ వైద్య సేవల వివరములను అందించడం, అదేవిధంగా ఆసుపత్రిలో ఈ ప్రసవాలు పోర్టల్ లో నమోదు చేయడం లాంటివన్నారు. సిజేరియన్ తగ్గించుకోవాలని, సాధారణ ప్రసవాలకు ముందు చేయాలని, అదేవిధంగా వైద్య నిపుణుల ఫిజీషియన్ల దగ్గర నమోదు అయ్యే హెచ్ఐవి కేసులను వివరాలను ఐసిటిసి సెంటర్ కు అందజేయా లన్నారు. అదే విధంగా రోజు వారి వివరాలలో కమ్యూనికేబుల్ డిసీజెస్, నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల వివరాల ను నమోదు చేయడం, ప్రతి ఆసుపత్రికి పాస్వర్డ ద్వారా నమోదు చేయాలని ఆదేశించినారు. అదే విధంగా పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారంగా నమోదు చేసుకున్న 51 ఆసుపత్రులలో వివరాలను రోజువారీగా ఫామ్ ఎఫ్ ద్వారా అందజేయాలని, నమోదు చేసుకోవాలని ఎలాంటి వివరాలు కావాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. అదేవిధంగా అవగాహన కలిగించాలని, ఆసుపత్రికి వచ్చే గర్భవతులకు ఆడబిడ్డ ఎంత ప్రాముఖ్యత ఉందో తెలియజేయాలన్నారు. అదేవిధంగా గర్భవతులకు వారి వారిని తీసుకువచ్చిన తల్లిదండ్రులకు, ఇంటి వారికి ఆడబిడ్డ ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని, అవగాహన కలిగించాలని అదేవిధంగా స్కానింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని పిసిపిఎన్డిటి యాక్ట్ బుక్కును, ఆసుపత్రిలో ఉన్న స్కానింగ్ మిషన్ల వివరాలను, సర్టిఫికెట్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలకు దారితీయకుండా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సమస్యల పైన దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి ప్రసాద్,డాక్టర్ యజ్ఞన శ్రీనివాస్, డాక్టర్ అనిల్, కుమార్, డాక్టర్ చంద్రదత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ నందిని, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శృతి, డాక్టర్ మాధురి, డాక్టర్ స్వాతి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ప్రశాంతి, సీనియర్ వైద్యులు ప్రశాంతి డిపిఓ నీలిమ కోఆర్డినేటర్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి డాక్టర్ అరుణ శ్రీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, నాయక్ ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మంచిర్యాల, 25, అక్టోబర్ ( ప్రజా జ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్ కుమార్ కు శనివారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం%శీ% ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం%శీ% మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచిర్యాల, నస్పూర్, విలీన గ్రామాల లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న మొత్తం 534 మంది పనిచేస్తున్నారన్నారని కావున అందులో నుంచి కొంతమందికి ప్రభుత్వపరంగా జీతాలు చెల్లించడానికి ప్రయత్నాలు జరుగుతు న్నాయని తమ సంఘం దృష్టికి తెలియ వచ్చిందన్నారు. కావున మిగతా 124 మందికి కూడా ప్రభుత్వం పరంగా జీతాలు చెల్లించడానికి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా వయసు పైబడిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, వారికి ఎలాంటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు చాలా నష్టపోతున్నారని కావున దానిని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగంలో తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

నస్పూర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని,విలీన గ్రామాల పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కార్పొరేషన్ కార్మికులతో సమాన వేతనము ఇప్పించాలన్నారు. తెలిపి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులకు రావాల్సిన హక్కులను వెంటనే అందించాలని, పలు డిమాండ్లతో కుడిన వినతిపత్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సంపత్ కుమార్ వినతి పత్రం ఇచ్చామన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించనీ పక్షంలో తమ సంఘం%శీ% ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తామని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సోయల్ ఖాన్, బూడిద సాగర్, ఆవుల శ్రీనివాస్, రాజేశం, రాజేందర్, అవునూరి లింగయ్య, లక్ష్మీనారాయణ, కొయ్యల వెంకటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కుక్కిరాల ప్రేమ్ సాగర్ రావు త్వరగా కోలుకోవాలని మున్సిపల్ కార్మిక సోదరులందరూ దేవుని ప్రార్థించారు.

# పోలీస్ సిబ్బంది, విద్యార్థులు యువత,రాజకీయ నాయకుల తో కలిసి పోలీస్ అమర వీరుల కు ఘన నివాళులు



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కౌటాల ఎస్సై డి. చంద్రశేఖర్

సిర్పూర్ (టి) అక్టోబర్ 25ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కౌటాల మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు,!జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది, రాజకీయ నాయకులతో కలిసి పోలీస్ అమరవీరుల స్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళు లు అర్పించిన అనంతరం కొవ్వొ త్తులతో ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి కౌటాల ప్రయాణ ప్రాంగణం వరకు కొనసా గిందని అన్నారు.అనంతరం ఎస్సై డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ! పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేవని అన్నారు. వారి సేవలను కొనియాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకున్నా రు.పోలీస్ అమరవీరుల కుటుం బాలను ప్రగాఢసానుభూతి తెలి పారు. విధినిర్వహణలో పోలీసు లు చేసిన సేవలు మరువలేని వాని అన్నారు. పారదర్శకతతో జవాబుదారీతనంతో సేవలు అందిస్తూ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను కోల్పోవ డం బాధాకరమనిఅన్నారు.వారు లేని లోటును జీర్ణించు కోలేని అన్నారు. ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులు త్యాగాలు మరువలేనివని వారు మాతో శాశ్వతంగా లేనప్పటికీ ఎప్పటికీ మా మనసులోనే ఉంటారని ఎస్సై డి చంద్రశేఖర్ అన్నారు.విధి నిర్వ హణలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వ హించుకుంటమని అన్నారు.ప్రజా శాంతి భద్రతలను కాపాడటంలో, గ్రామాల్లో అసాంఘిక కార్యకలా పాల నిర్మూలనలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రజలతో సత్సంబంధాలు నెల కొల్పి,సామాజిక సేవల్లోను పోలీ సులు ముందుండి పనిచేస్తున్నా రని ఎస్సై డి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకు లు, విద్యార్థులు యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# పాఠశాలను సందర్శించిన అధికారులు..

మందమర్రి, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి ): ఏరియా లోని సింగరేణి పాఠశాలను శనివారం ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కొత్తగూడెం జిఎం వెంకట చారి సందర్శించారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం యొక్క ఆవశ్యకత పై సందేశం ఇచ్చారు. పాఠశాలను, రికార్డులను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి అలాగే పరీక్షలలో మంచి మార్కులు ఎలా సాధించాలో సూచనలు చేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రయోజకులు కావాలి అనే అంశంపై పిల్లలతో మాట్లాడరు. ఈ కార్యక్రమంలో జి.ఎం ఎడ్యుకేషన్ వెంకట చారి, ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్, ఎస్టేట్స్ ఆఫీసర్ నవనీత, డి.వై.పి.ఎం ఆసిఫ్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ జే.పురుషోత్తం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాల నిర్మూలనే లక్ష్యం - సిఐ శశిధర్ రెడ్డి..

మందమర్రి, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి): మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని యాపల్, అంగడి బజార్ ఏరియాలలో శనివారం సిఐ శశిధర్ రెడ్డి అధ్వర్యంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సరైన వాహన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడంతో పాటుగా బెల్ట్ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 29.10 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నాయనే అనుమానం ఉన్న ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతు నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా లేదా అమ్మినా వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, దేవపూర్ ఎస్సై గంగారం, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాశీపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్ మరియు మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.




## వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో డిప్యూటేషన్ పై ఉపాధ్యాయుని వేరే మండలానికి పంపించడం పై తల్లిదండ్రుల ఆవేదన

**డిప్యూటేషన్ రద్దు చేయాలని మండల విద్యాధికారికి వినతి పత్రం**

**జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధి కారి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిప్టేషన్ రద్దుచేసి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి**



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా:** సిర్పూర్(టి) మండల కేంద్రంలోని చింతకుంట గ్రామంలో ఉన్న ప్రాథ మికోన్నత పాఠశాలలో 128 మంది విద్యాభ్యాసిస్తున్నారని విద్యార్థులకు సరిపడా ఉపాధ్యా యులు లేరని ప్రథమికోన్నత స్థాయి తరగతుల్లో 46 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ఉపాధ్యాయులు అవసరం అయితే ప్రాథమికోన్నత స్థాయి లో ముగ్గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని ఇంకొక ఉపాధ్యాయునీ అత్యవసరం ఉందని అదేవిధంగా ప్రాథమిక పాఠశాల స్థాయిలో 82 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యా యులు అవసరం ఉండగా నలు గురు టీచర్లు విధులు నిర్వహిస్తు న్న క్రమంలోఅందులో నుంచి ఒక ఉపాధ్యాయుని డిప్యూటేషన్ పై కాగజ్నగర్ మండలానికి పంపిం చడం పై తల్లిదండ్రులు ఆవేదిస్తూ ఉపాధ్యాయుని డిప్యూటేషన్ రద్దు చేయాలని మండల విద్యాధి కారి కార్యాలయ సిబ్బందికి స్థాని కుడు శ్రీనివాస్ వినతి పత్రం సమ ర్పించారు.అనంతరం పేరెంట్, హెడ్మాస్టర్ రమేష్,స్థానికుడు శ్రీని వాస్ మాట్లాడుతూ! పాఠశాలలో 8 మంది ఉపాధ్యాయులు అత్య వసరం ఉండగా ఏడుగురు విధులు నిర్వహిస్తున్నారని ఉన్న ఏడు గురిలో ఒక ఉపాధ్యాయునికి వర్క్ అడ్జస్మెంట్ లో భాగంగా డిప్టేషన్ పై వేరే మండలానికి పంపించడంతో విద్యార్థులు విద్యాపరంగా నష్టపోవాల్సి నా పరిస్థితి వస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యకు దూరమవు తారని ఇంకొక ఉపాధ్యాయుని నియమించాలి గాని ఉపాధ్యా యులలో ఒక ఉపాధ్యాయుని వేరే మండలానికి పంపించడం సమం జసం కాదని దీనివల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనవ్యక్తం చేస్తు న్నారని అన్నారు.జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి స్పందించి విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యా యుని డిప్యూటేషన్ రద్దు విద్యా ర్థులు విద్యాపరంగా నష్ట పోకుం డా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేని ఎడల విద్యాధికారి కార్యాలయం ముట్టడి చేస్తామని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోనే పలు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ఉదాహర ణకు నవ్వేగావ్ ప్రాథమిక పాఠశా లలో 47 మంది విద్యార్థులు ఉన్న ప్పటికీ అక్కడ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయకుండా వేరే మం డలాలకు పంపడం పూర్తిగాఅన్యా యమని అన్నారు. మండలంలోని పాఠశాలల పరిస్థితులను పరిగణ లోకి తీసుకోకుండా ఇష్ట ఇస్తాను సారంగా బదిలీ చేయడం విద్యా ర్థుల విద్యాపరమైన ప్రయోజనా లకు విరుద్ధమని పేర్కొన్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు జిల్లా పాలనా ధికారికి విజ్ఞప్తి చేస్తూ మండలం లోని ఖాళీగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను తక్షణం సర్దుబాటు చేయాలి. విద్యార్థులు విద్యాపరంగా నష్టపోకుండా తగిన చర్యలు తీసుకోవాలి. మండల విద్యాధికారులు నియమాలకు విరుద్ధంగా వ్యవహరించ కుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలి" అని కోరారు. ఇట్టి విషయంపై ప్రజా జ్యోతి ప్రతినిధి మండల విద్యాధికారి వేణుగోపాల్ను సంప్రదించగా, ఈ బదిలీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేసినట్లు ఆయన తెలిపారు.



## అధ్యక్ష పదవికి కాంపెల్లి సమ్మయ్యకు అత్యధిక అవకాశాలు..

**మందమర్రి, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో పట్టణానికి చెందిన సింగరేణి సీనియర్ కార్మిక నేత కాంపెల్లి సమ్మయ్యకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఐ.ఎన్.టి.యు.సి నాయకులు ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి కార్మిక నేతగా సుదీర్ఘ అనుభవం ఉండటం తదితర కారణాల వల్ల అధిష్టానం పరిశీలనలో సమ్మయ్య పేరు ముందంజలో ఉన్నదని తెలిపారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు ఆ పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టిందని ఈ నెల 17 వరకు ఆశావాదులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దరఖాస్తులను పీ.సీ.సీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏ.ఐ.సి.సి ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ లు పరిశీలిస్తున్నారని అన్నారు. డీసీసీ అధ్యక్ష పదవి అర్హతలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పలు నిబంధనలు విధించిందని తెలిపారు. ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర ఉపాధ్యక్షునిగా బెల్లంపల్లి రీజియన్ లో సమ్మయ్యకు విస్తృత పరిచయాలు ఉన్నాయి అని ఇది కూడా ఆయనకు కలిసి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. జిల్లాలో నలుమూలలున్న కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొనిపోయే నాయకుడు సమ్మయ్య అని కాంపెల్లి సమ్మయ్యకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రావాలని ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏకల సత్యనారాయణ, ఆరకొండ ఆంజనేయులు, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూనె సాంబయ్య, కే.కే.ఓ.సి ఫిట్ సెక్రెటరీ డి.మల్లికార్జున్, కే.కే ఓ.సి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, జె నరసింహారెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు..

## ప్రైవేట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయురాలికి మండల విద్యాధికారి సన్మానం



**సారంగాపూర్ అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** 2025 సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి గురుపూజోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు నిర్మల్ జిల్లా కలెక్టర్, నియోజకవర్గం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇటీవల ప్రధానం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా అవార్డులు ప్రధానం చేశారు. సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామంలోని నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు మంచాల కృపారానికి కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. వారిని ప్రశంసిస్తూ శనివారం నేతాజీ పబ్లిక్ స్కూల్ పాఠశాల యాజమాన్యం మండల విద్యాధికారి మహేందర్ చేతుల మీదుగా మెమొంటో జ్ఞాపికను అందజేశారు. విద్యార్థుల పురోభివృద్ధికి మార్గదర్శిల ఉపాధ్యాయులు పనిచేస్తారని తెలిపారు జీవన మనుగడలో విద్యను మించిన సంపద ఏది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగుంట గంగాధర్, పాఠశాల వ్యవస్థాపకులు ఐర రామ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ చవాన్ ప్రకాష్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, అశోక్, నేతాజీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ పర్మార్శ 5వేల నగదు సహాయం చేసిన ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్

**ఖానాపూర్ అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త ఆర్మూరి రవి ఇటీవల మృతి చెందిన విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం చేశారు అంతకుముందు మండలంలోని గోడల పంపు, గోసం పల్లె లలో సుదర్శన్ చందు కుటుంబాలను పరామర్శించారు ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ రాజు నాయక్ డీలర్ నారాయణ లక్ష్మీపతి గౌడ్ ఉన్నారు



## ఎమ్మెల్యే పరామర్శ

**లక్షణ చాంద, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి :** మండలంలోని చింతల్ చాంద లో మద్దెల సుధీర్ ముని పెల్లి లో సంజీవరెడ్డి లక్ష్మణ చాంద లో బ్రహ్మదండి రామచందర్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను శనివారం రోజున ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి వారికి సానుభూతి వ్యక్తపరిచారు. ఆయన వెంట మండల బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.




# దళారీలను నమ్మి రైతులు మోసపోరాదు

### కింటల్ కి 2400 ధరనిర్ణయం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి ) :** రైతులు మధ్య దళారీలనునమ్మి మోసపోరాదని ప్రజా ప్రభుత్వ నిర్ణయించిన ధర 2400లకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ లోనే విక్రయించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయఆవరణలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలొ మొక్కజొన్నలు విక్రయించి లాభాలు గడించాలని సూచించారు కొనుగోలు కేంద్రానికిపంట తీసుకువచ్చే రైతులు తమ తమ ఆధార్ కార్డు లతోపాటు బ్యాంక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన మొక్కజొన్న రైతులకు డబ్బులు వారి వారి ఖాతాలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం తహసీల్దార్ సుజాత వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి సుజాత వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆజం ఉద్దీన్ లతోపాటు పలువురు అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకేని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిర్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, మాజీ మార్కెట్ కడార్ల గంగ నరసయ్య జంగిలి శంకర్ కామోజీ శ్రీనివాస్ బిక్కీ రాజన్న పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కడెం,అక్టోబర్25(ప్రజా జ్యోతి):** నిరుపేదల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జపటేల్ అన్నారు. రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ని రుపేదలందరికీ ఇందిరమ్మ పథకం అమలు చేస్తుందని, పేదల ను ఆదుకుంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కన్నారు. శనివారం కడెం మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామంలో గల తోటి గూడెం గిరిజనులకు, ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజే శారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రభుత్వం నుండి ఇళ్లు మంజూరైన పేదలు సకాలంలో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాల న్నారు. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడు తుందన్నారు. గిరిజనుల సమ స్యలను పరిష్కరించడానికి త న వంతు కృషి చేస్తానని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ధర్మాజీపేట్ గ్రా మానికి చెందిన కాంగ్రెస్ కార్య కర్త రోడ్డ చందు, ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోగా, ఇదే గ్రామానికి చెందిన గాజుల నరేష్, గుండెపోటు వల్ల చని పోగా ఇరువురి కుటుంబ స భ్యులను పరామర్శించారు. ఈ వేరువేరు కార్యక్రమాలలో, ఎం పీడీవో అరుణ, కాంగ్రెస్ మండ ల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్, గొల్ల వెంకటేష్,తరి శంకర్, ఆకుల లచ్చన్న, సొధాని రాజన్న, లింబారావు, వెంకటేష్ త దితరులు పాల్గొన్నారు.





# పత్తి కొనుగోలుకు పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎ టువంటి నష్టం జరగకుండా ప టిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒ క ప్రకటనలో తెలిపారు.ఆదిలా బాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు అక్టో బర్ 27, 2025 నుండి ప్రారం భం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశా ల ప్రకారం రైతులకు ఎంఎస్పీ (ఎం ఎస్ పి) ధర లభించేలా సి సి ఐ కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా పత్తి కొనుగోళ్లు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందుగానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్ రన్ నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ %ూజూ%ల ఆధ్వర్యంలో 10 మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రామాల్లో ఆరబెట్టి తేమ శాతం 8% నుండి 12% మధ్యగా నిర్ధారించారని, అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్%-ూ%, ఆదిలాబాద్%-దీ% కొనుగోలు కేంద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు. అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రైతులు, జిన్నింగ్ మిల్ యజమానులు, %జజ×% ప్రతినిధుల సమక్షంలో వేలంపాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 27 నాటికి ఆదిలాబాద్ లో %ూ, దీ% కేంద్రాలలో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, మొత్తం సుమారు 8,128 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎవరైనా వాస్తవాలను తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయకూడదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, మద్దతు ధర విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అలాగే నిన్న జరిగిన ప్రాథమిక కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని, ఎలాంటి ఆందోళన చెందకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పత్తి కొనుగోలు కు పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎ టువంటి నష్టం జరగకుండా ప టిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒ క ప్రకటనలో తెలిపారు.ఆదిలా బాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు అక్టో బర్ 27, 2025 నుండి ప్రారం భం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశా ల ప్రకారం రైతులకు ఎంఎస్పీ (ఎం ఎస్ పి) ధర లభించేలా సి సి ఐ కొనుగోలు కేంద్రాలను త్వ రితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలి పారు. కేంద్ర ప్రభుత్వం సూచిం చిన విధంగా పత్తి కొనుగోళ్లు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందు గానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్ రన్ నిర్వ హించబడిందని కలెక్టర్ వివరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ ఏఈఓల ఆధ్వ ర్యంలో 10 మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రా మాల్లో ఆరబెట్టి తేమ శాతం 8% నుండి 12% మధ్యగా ని ర్ధారించారని, అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యం లో ఆదిలాబాద్%-%ఎ, ఆదిలా బాద్%-%బీ కొనుగోలు కేంద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు. అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రైతులు, జి న్నింగ్ మిల్ యజమానులు, సిసిఐ ప్రతినిధుల సమక్షంలో వేలంపాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొ న్నారు.అక్టోబర్ 27 నాటికి ఆ దిలాబాద్ లో ఎ, బి కేంద్రాలలో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, మొత్తం సుమారు 8,128 క్విం టాళ్ల పత్తి కొనుగోలు జరగను న్నట్లు కలెక్టర్ వివరించారు. ఎవరైనా వాస్తవాలను తెలుసు కోకుండా వ్యాఖ్యలు చేయకూ డదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతు ల పక్షాన నిలిచి, మద్దతు ధర విషయంలో ఎటువంటి అన్యా యం జరగకుండా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకుంటుం దని తెలిపారు.అలాగే నిన్న జరిగిన ప్రాథమిక కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతిని ధులు హాజరయ్యారని తెలిపా రు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని, ఎలాంటి ఆందోళ న చెందకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కోరా రు.

# మిత్రుల ఆర్థిక సహాయం

**లక్ష్మణ చాంద, అక్టోబర్25 (ప్రజా జ్యోతి):** లక్ష్మణ చాంద మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన కుంటాల రాజేశ్వర్ వారం రోజుల క్రితం మరణించడంతో శనివారం రోజున 1992-93 సంవత్సరంలో ఆయనతో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు, స్నేహితులు ఆయన కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయంగా 14 వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏలేటి గంగారెడ్డి, అయిట్ల సుదర్శన్, నూతి కాడి రాజారెడ్డి, వంశీధర్ రావు, కలిగిరి భూమా రెడ్డి, జి. రామ్, సాయన్న, కిష్టయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు ఉన్నారు.



# స్టాకింగ్, బ్లాక్‌మెయిల్ బెదిరింపు కేసులో ఇద్దరి అరెస్ట్

**ఇద్దరూ నిందితులపై మావల పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు**

**మహిళల చిత్రాలు బహిర్గతం చేస్తానని బెదిరింపులు చేసిన ఇద్దరు నిందితులు : మావల సీఐ కర్ర స్వామి**





**మావల, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** మవాలా పోలీసు స్టేషన్, అది లాబాద్ జిల్లా పరిధిలో మహి ళా విద్యార్థిని పై జరిగిన తీవ్ర మైన స్టాకింగ్, బ్లాక్ మెయిల్, క్రిమినల్ బెదిరింపు కేసులో ఇ ద్దరు నిందితులను అరెస్ట్ చే యడం జరిగిందని మావల సీ ఐ కర్ర స్వామి తెలిపారు. క్రైం నం: 566/2025, మావల, సెక్షన్ 78 (స్టాకింగ్), 351(2) (క్రిమినల్ బెదిరింపు), రీడ్ విత్ 3(5) (సామూహిక ఉద్దేశ్యం) కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో షేక్ స ల్మాన్ ఆటో డ్రైవర్, ఇమ్రాన్ ఖాన్ చికెన్ వ్యాపారి లను శనివారం అరేస్ట్ చేసినట్లు తెలి పారు. 19 ఏళ్ల ఏఎన్ఎం విద్యార్థిని గత 23 న మవాలా పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణలో నిందితులు ఇద్దరు ఒకే బ్యాచ్‌లో చదివే వ్యక్తి ద్వా రా పరిచయం చేసుకుని స్నే హం పేరుతో దగ్గరయ్యారు. గాంధీ పార్క్‌లో బర్త్‌డే పేరుతో బాధితురాలితో దగ్గరగా ఫోటో లు తీసుకున్నారు. బాధితురా లు సల్మాన్ ప్రేమ ప్రస్తావనను తిరస్కరించగానే ఆమెతో తీసు కున్న ఫోటోలను దుర్వినియో గం చేయగా. ఆమె స్నేహితురా లి అభ్యంతరకరమైన ఫోటోలు ఉన్నాయని కూడా అబద్ధంగా చెప్పాడు. ఇలా నిరంతరం గా వేదింపులు ప్రారంభించారు. ఫోన్ కాల్స్, మానసిక వేధింపు లు కొనసాగించారు. చివరికి బెదిరింపులకు ఒడిగట్టారు. గత అక్టోబర్ 20న టీచర్స్ కాలనీ, మవాలాలోని ఎం.ఎస్. బేకరీ వద్ద కలవాలని, లేకపోతే ఫో టోలను బహిరంగం చేస్తానని బెదిరించాడు. మావలా పోలీ సులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రమాణాధారాల ఆధారంగా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మవాలా పీఎస్ సిబ్బందితో క లిసి 25న పొలిటెక్నిక్ కాలేజీ, బాలాజీనగర్ సమీపంలో నింది తులను అరెస్ట్ చేశారు. విచా రణలో నిందితులు తమ నేరా న్ని ఒప్పుకున్నారు. వివిధ మ హిళలకు స్నేహం పేరుతో దగ్గరై ఫోటోలు తీసుకుని వాటిని బె దిరింపులకు, వేధింపులకు ఉ పయోగించేవారని అంగీకరిం చారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెం డు స్మార్ట్‌ఫోన్లు (ఒక ఓపో, ఒక రియల్ మీ) స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ లో బాధితురాలి ఆరోపణలను బలపరిచే డిజిటల్ సాక్ష్యాలు లభ్యం అయ్యా యి. నిందితులను స్పెషల్ జూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (పిసిఆర్) కోర్టుకు హాజరుపర చగా జ్యుడీషియల్ కస్టడీకి త రలించారని తెలిపారు. ఈ ఇద్దరు నిందితుల చేత స్టాకిం గ్, బ్లాక్‌మెయిల్ లేదా వేధింపు లకు గురైన ఇతర మహిళలు, విద్యార్థులు వెంటనే మవాలా పోలీసు స్టేషన్‌ను సంప్రదిం చాలని విజ్ఞప్తి చేశారు. బాధి తుల వ్యక్తిగత గోప్యత పూర్తి గా రక్షించ బడు తుందని అన్నారు. సమాజంలో ము ఖ్యంగా మహిళలు, విద్యార్థుల భద్రతకు మావల పోలీసులు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఇలాంటి నేరాలలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని చెప్పారు.

# ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** ఏపికే ఫైల్స్ పట్ల ప్రజలు తప్ప ని సరిగా అప్ర మత్తంగా ఉండా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ అన్నారు. ఆధునిక భారతదేశంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన వేల దాని తో పాటు ప్రజలను మోసగించే సైబర్ నేరాలు ఎన్నో రకాలుగా జరుగుతూ ప్రజల ఆర్థిక నష్టా లకు కారణమవుతున్న సంద ర్భంగా ప్రజలకు అప్రమత్తతో వ్యవహరించడం త ప్పనిస రిగా ఉంటుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఐపిఎస్ సూచించారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రక టన విడుదల చేస్తూ సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అ వగాహనతో అప్రమత్తలతో వ్య వహరించాలని తెలిపారు. గ తవారం జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి 29 ఫిర్యాదు లు అందాయని అందులో ము ఖ్యంగా కలిసి వ్యాపారం చేద్దా మని, మహిళతో స్నేహం చే స్తూ, అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయంటూ మో సం చేయడం, సోషల్ మీడి యా లో ఆఫర్ల పేరుతో తక్కు వ రేటుకి దుస్తులు అందజేస్తా మని మోసం జరుగుతుందని, వాటిపట్ల అప్రమత్తతో వ్యవహరించాలని వాటిని నమ్మ వ ద్దని సూచించారు. సైబర్ నేరా లు జరిగిన ఎడల వెంటనే 1930 కి లేదా సైబర్ క్రైమ్ వె బ్సైట్ లో ఫిర్యాదులను నమో దు చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీ య సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉం చడం జరుగుతుందని తెలిపా రు. ప్రతివారం జిల్లా సైబర్ క్రై మ్ బృందం చే గ్రామాలలో అ వగాహన కార్యక్రమాలు నిర్వ హించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలి పారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరి ధిలో సైబర్ వారియర్ను ఏర్పా టు చేసి సైబర్ క్రైమ్ పై విద్యా ర్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువ తను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితు లు తక్కువ సమయంలో ఎ క్కువ డబ్బులు సంపాదించా లని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నందు నకిలీ అప్లికేషన్లు ఏపీకె ఫైల్స్ వాట్సాప్ గ్రూపుల నందు తిరుగుతున్న సందర్భంలో ప్రజ లు అప్రమత్తతో వ్యవహరించా లని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఆదిలాబాద్ ఒకటో పట్టణానికి చెందిన వ్యక్తి, హైదరాబాద్ చెం దిన మహిళతో వ్యాపారం చే స్తుందని నమ్మి, ప్రమాదంలో ఉన్నానని మహిళ తెలపగా 1, 23,000 రూపాయలను పంపగా ఆమహిళ మోసం చేయ డం జరిగింది. ఆదిలాబాద్ ఒక టో పట్టణానికి చెందిన వ్యక్తితో మీకు పార్సల్ వచ్చింది, చిరు నామా తప్పుగా ఉంది, మీకు పంపించబడిన లింకు ద్వారా పది రూపాయలు పంపాలని తెలిపి క్రెడిట్ కార్డు ద్వారా 46 వేల రూపాయలను తస్క రిం చడం జరిగింది. నేరేడుగొండ మండలానికి చెందిన వ్యక్తికి అమెరికాలో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక వ్యక్తి నమ్మబలికి హైదరాబాద్ కి వచ్చినప్పుడు కలుస్తానని ముంబై విమానా శ్రయంలో చిక్కుకున్నానని నమ్మబలికి 55000 అడగగా బాధితుడు 20వేలను పంపి తిరిగి సంప్రదించాలని చూడగా మోసపోయాడని గ్రహించి సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేశారు.



## నిర్మల్ జిల్లా అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సిసి రోడ్లు డ్రైనేజీలకు భూమి పూజ**

**లక్ష్మణచాంద, అక్టోబర్25 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని బీజే ఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున సి ఆర్ ఆర్, గ్రాంట్స్ 40 లక్షల రూపాయల నిధులతో పార్పల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మెడిసిమ్మె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, తక్కల రమణారెడ్డి, మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, సురకంటి ముత్యం రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఓస రాజు, లక్ష్మణ్, జమాల్, అనిల్, వేణు, రవి, జనార్ధన్, సుమన్, రాజేశ్వర్, అర్జున్ మండల బీజేపీ కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందీ గా సిద్ధం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) ప్రక్రియను అత్యం త ఖచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించా రు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా ఆయన జిల్లా కలెక్టర్లతో స మీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందు లో ఎలాంటి పొరపాట్లకు తా వు ఉండకూడదని స్పష్టం చేశా రు. ప్రతి బూత్ స్థాయిలో బా ధ్యతాయుతంగా పని చేయాల ని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎ న్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేం దుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలో ని చాబ్రా, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పా ల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘాలకు సోలార్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్‌లు

**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** జిల్లాలో స్వయం సహాయక మ హిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, గ్రైం డింగ్ యూనిట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదే శించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమీక్షా స మావేశంలో కలెక్టర్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాల పురోగ తిని చర్చించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, ఎన్ పిఏలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక సహా యం, స్త్రీనిధి ప్రగతి, కౌమార సభ్యుల గుర్తింపు వంటి అంశా లపై వేగంగా చర్యలు చేపట్టా లని సూచించారు. ఇందిరా మహిళా శక్తి బజార్ యూని ట్లు, గ్రైండింగ్ యూనిట్ల స్థాప నకు ప్రతిపాదనలు వెంటనే సి ద్ధం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా బ్యాంకు లింకేజీ, ఎన్ పి ఏలు, స్త్రీనిధి రుణాల వసూలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆర్థిక సహా యం వంటి అంశాలపై సమీ



క్షించిన కలెక్టర్, లబ్ధిదారులకు సహాయం అందించడంలో ఎ టువంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. స్త్రీని ధి రుణాలను వంద శాతం రీపే మెంట్ చేయాలన్నారు. రుణా లను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్డీఓ రవీంద ర్ రాథోడ్, ఎల్‌డిఎం ఉత్పల్ కుమార్, ఏపీఎం, డిపిఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నా రు.

# కొలారి వంతెన వద్ద రెండు వైపులా గుంతల మయం





**బజార్ హత్నూర్, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పరిధిలోని కొలారి గ్రామం వద్ద అంతరరాష్ట్ర రహదారిలో వాగు మీద లోలెవల్ వంతెన ఉండేది. గతరెండుసంవత్సరాల క్రితం ఈ వంతెన తొలగించి నూతన హైలెవల్ వంతెన ఆగమేఘాల మీద పనులు చేపట్టారు. వంతెన పనులు పూర్తి అయి సుమారు రెండు సంవత్సరాలకాలంగడుస్తుంది. కానీ వంతెన వద్ద మిగిలిన పని ఇంకా పూర్తి కాలేదు. రెండు వైపులా నాణ్యత లేని మొరం వేసినందున అది మొత్తం రెండు దిక్కుల జారీ పోయింది. నిత్యం వందల భారీ, చిన్న, పెద్ద వాహనాలు సొనాల మీదుగా మహారాష్ట్ర లోని నాందేడ్, కిన్వట్, తదితర పట్టణాలకు ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు. ఖగుంతలు, బురదలో వాహనాలు చిక్కుకొని ప్రయాణీకులు అనేక చిక్కులు పడాల్సిన పరిస్థితి ఉంది. ఆర్ -బి శాఖ అధికారులు నిర్లక్ష్యం ,నిద్రావస్థలో ఉన్నారేమోనని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, సంబందించిన అధికారులు, నాయకులు ఇకనైనా దీనిపై దృష్టి సారించి ఇక్కడ పరిస్థితి చక్కెపర్చాలని ప్రయాణీకులు, వాహనాలు నడిపే యజమానులు అధికారులను కోరుతున్నారు .నాయకులు కూడా ఈ వంతెన వద్ద రోడ్డు బాగుకోసం కృషి చేయాలని పలువురి ఆకాంక్ష.



# మద్యం వ్యాపారుల సిండికేట్

కాగజ్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం మద్యం టెండరు 2025-27లో భాగంగా జిల్లాలో 32 దుకాణాలకు ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఈ నెల 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆసిఫాబాద్ డివిజన్ లో 16, కాగజ్‌నగర్ డివిజన్‌లో 16 దుకాణాల కేటాయింపునకు అధికారులు టెండర్లు నిర్వహిస్తున్నా రు. కాగా ఇప్పటివరకు కాగజ్‌నగర్ డివిజన్‌లో-20 టెండర్లు, ఆసిఫాబాద్ డివిజన్‌లో-80 టెండర్లు దాఖలయ్యాయి. కాగజ్‌నగర్‌లోని మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మరినట్లు తెలుస్తోంది. పట్టణంలో మద్యం వ్యాపారంలో కింగ్‌మేకర్లుగా ఎదిగిన కొంత మంది ముఠాగా ఏర్పడి గ్రూపులను ఏర్పాటు చేశారు. ఈ వ్యాపారులే ఆసక్తి ఉన్న వారితో అప్పులిచ్చి పెట్టుబడులు పెట్టిస్తున్నారు. మూడు లక్షల రూపాయల నగదు ఇచ్చి టెండరు వేసేట్టు పలు రహస్య ఒప్పందాలు చేస్తున్నారు. ఇందుకు పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆసక్తి ఉన్న వారు ఈ గ్రూపుల్లో చేరుతున్నారు. అయితే ఇందుకు పెట్టుబడి వీరిదే, టెండరులో దుకాణం వస్తే వీరు చెప్పిన నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందే. వీరు ఎవరికి దుకాణం ఇవ్వాలన్న వారికి ఇవ్వాల్సిందే. ఒకవేళ దుకాణం రాకపోతే పెట్టుబడి డబ్బులు వాయిదా పద్ధతిలో ఇచ్చేటట్టు ఒప్పందం చేసుకుంటున్నారు. మద్యం వ్యాపారుల మాయాజాలం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రక్రియతో రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం గండిపడే అవకాశాలుండటంతో పోలీసులు రంగప్రవేశం చేసి పలువురు వ్యాపారులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వాకబు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

# కౌమార బాలికల సాధికారతకు అందరూ తోడ్పాటు అందించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** కౌమార బాలికల సాధికారత, అభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి వర్గం చురుకైన పాత్ర పో షించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో"స్నేహ కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్ట ర్ రాజర్షి షా మాట్లాడుతూ, "స్నేహ" కార్యక్రమం ప్రధాన ల క్ష్యం 15%-%18 సంవత్సరాల వ యస్సు గల యువతులను శక్తి వంతం చేయడమేనని తెలిపా రు. ఈ కార్యక్రమం ద్వారా యువతుల్లో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, సరైన పోషకాహా రం, సురక్షిత వాతావరణం, వి ద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా దారితీ స్తుందని వివరించారు. అధి కా రులు గ్రామాల వారీగా15%-%18 సంవత్సరాల యువతులను గుర్తించి స్వయంసహాయక బృందాలుగా ఏర్పాటు చేయా లని సూచించారు. యువతుల ఆర్థిక స్వావలంబన కోసం వీటి ని బలోపేతం చేయాలన్నారు. సురక్షితత, భద్రత, పోషకాహా రం, ఆర్థిక అవగాహన, మహి ళా సాధికారత అంశాలపై ప్ర త్యేక అవగాహన కార్యక్రమా లు నిర్వహించాలని ఆదేశిం చారు. స్నేహ గ్రూపులను గ్రామ, మండల స్థాయిలో సమావేశా లు నిర్వహించేలా చర్యలు తీ సుకోవాలని కలెక్టర్ సూచించా రు. గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, స్వచ్ఛంద సంస్థలు సమన్వ యంతో పనిచేయాలన్నారు. అలాగే, జిల్లా, మండల స్థాయి లో నిర్వహించే ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో యువతుల భా గస్వామ్యాన్ని పెంచడంతో పా టు, ఓపెన్ స్కూల్, ఉల్లాస్, ఉన్నత విద్య, నైపుణ్యాభి వృ ద్ధి, కెరీర్ గైడెన్స్ వంటి అంశాల పై వారికి మార్గదర్శకత్వం అం దించాలన్నారు. అనంతరం కలె క్టర్ అధికారులతో కలిసి స్నేహ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థా.స) రాజేశ్వర్, శిక్షణ కలెక్ట ర్ సలోని చబ్రా, డీఆర్డీఓ రవీం దర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధి కారి మిల్కా, సిడిపిఓలు, వివి ధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.



# కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి



## సకల కళ డైరెక్టర్ కాత్లే శ్రీధర్

**ఇచ్చోడ, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ కళాకారుల ది నోత్సవం సందర్భంగా గుడి హ త్నూర్ మండలం తోషం గ్రా మానికి చెందిన కళాకారులు మేశ్రం భగవాన్ దాస్, రాము లు ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆది వాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ ఆదివాసి బిర్ధ్ గోండు జాతికి చెందిన కిక్రీ వా యిద్యాకరులు మేశ్రం భగవాన్ దాస్, సెద్మకి రాములు తమ చిన్ననాటి నుండి కిక్రి వాయి ద్యాన్ని నేర్చుకొని అదే వృత్తిగా కొనసాగిస్తూ కొన్ని ఏళ్ల నుండి జీవనాన్ని సాగిస్తున్నారు. కానీ ఇంతవరకు ప్రభుత్వ నుండి ఎ లాంటి లబ్ది తీసుకోలేదు. మరి కొంతమంది కళాకారులు పెప్రే కలికోం వంటి వాయిద్యాలు వా యించి శ్వాస కిడ్నీ సంబంధిత వ్యాధుల ద్వారా చనిపోయా రు. ప్రస్తుత కాలానికి వచ్చే సరి కి కిక్రి వాయిద్యం కనుమరుగు అయ్యే దిశగా ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి మట్టి కళారూపాలను గుర్తించి, కళాకారులను ప్రోత్సహించే వి ధంగా 50 ఏళ్లకు పై బడిన కళా కారులకు 5000 వేల రూపా యల చొప్పున పెన్షన్, ఇందిర మ్మ ఇల్లు వంటి సదుపాయా లను వారికి కలిగిస్తే ఇలాంటి కళా ముందుకు వస్తుందని, మ నోధైర్యంతో ముందుకు సాగి ఇ లాంటి కళా నైపుణ్యాలను మ రింత పెంచుకొని భావితరాల కు అందించే దిశగా వీరంతా ఉంటారని అన్నారు. ఈ కార్య క్రమంలో తోషం పటేల్ మెస్రం భగవాన్ దాస్, గంగు బాయి, సేద్మకి రాములు, బిర్ధ్ గోండు సంఘం గౌరవ అధ్యక్షుడు పెం దూర్ ఆనంద్ రావు, మాజీ స ర్పంచ్ కుమ్ర శంభు, సత్యమ్మ, రుక్మిణి బాయి, యువ నాయ కులు గేడం సీతారాం, కళాకా రులు నరేష్, చంద్రకాంత్, గణే ష్, రమేష్, ప్రవీణ్, తదితరు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తీరు ఒక వైపు.. ప్రకృతి మోత ఇంకో వైపు రైతు గట్టేక్కుడు ఏ తీరో మరీ!

**బజార్ హత్నూర్, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండలంలో శుక్రవారం, శనివారం ఈ రెండు రోజులు రాత్రి 8గంటలతర్వాత నె ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఈ వర్షంతో రైతులు తీవ్ర నష్టం చవి చూసే అవకాశం ఉంది. ఇదివరకే మొక్క జొన్న, సోయా బీన్, పంటలు చేతి వచ్చి ఇళ్లలో ఉన్నాయి. ప్రభుత్వం వారికి అమ్మాలి అంటే వ్యవసాయవిస్తరణ అధికారులు వారి రికార్డులలో నమోదు చేసుకొని, ఆధార్, ఫోన్ నెంబర్, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా పుస్తకాలు ఉండి, ఉంటేనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర లభించును, అని ఒక పక్కలి ప్రభుత్వ పెద్దలు సెలవి స్తున్నారు. ఇంతే కాకుండా తేమ శాతం 8%మొదలుకొని 12% శాతం దాటకూడదు. తేమ దాటిన పంటగింజలు మార్కెట్ యార్డు తేవద్దని ఒకవేళ నిబంధనకు వ్యతిరేకంగా రైతు పంట గింజలు తీసుకొని వస్తే కొనబడదని రైతు నష్టం చవి చూడాల్సి ఉంటుందని ముందే హేచ్చరిస్తున్నారు. మరో వైపు పుండుమీద కారం పొడి చల్లినట్లు ప్రకృతి కన్నెర్ర చేసిచలికాలం కూడా వేసవిని తలపించినట్లు వర్షాలు వద్దంటే వస్తుందని రైతులు కుర్రోమొర్రో అని మత్తుకుంటు న్నారు. ఇక పండించిన పంట కు ఇళ్లలో స్థలం లేక కొందరు కిరాయి ఇళ్లలో దాచే ప్రయత్నం చేయగా, మరికొందరు ప్రయివేటు వ్యాపారం చేసే వారికి అమ్మే సి సొమ్ము చేసికోవాలనో వెళ్తే అమ్మబోతే అరవి కొనబోతే కొరవి అన్న చందంగా పరిస్థితి ఉంది. పంట గింజలు కొనుటకు మద్దత్తు ధర కంటే తక్కువకే రైతులు అమ్ముకొనే పరిస్థితి ఉంది. అప్పు సప్పు చేసి పెట్టుబడులు పెట్టారు. కనుక ఎలాగైనా పంటలు అమ్మి అప్పు సప్పు తీర్చటమే గిట్టుబాటు లేక ఒక ఏడుపు అయితే, వరుణ దేవుడు మోత ఇంకో వైపు ఈ రెంటికి నడుమ చిక్కుకున్న రైతులను ఆ పై వాడే ఆదుకుంటే తప్ప రైతన్నలకు బయట పడే అవకాశం కనిపించడం లేదు. ఇక రైతులను ఆ దేవుడే కాపాడాలి మరీ!

# ఆదిలాబాద్ పట్టణానికి మహర్దశ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణానికి మహా ర్దశ పట్టనుంది. పట్టణాన్ని మ రింత అభివృద్ధి చేసేందుకు తా జాగా 15 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్ల డించారు. పట్టణంలో వివిధ 52 అభివృద్ధి పనుల కోసం ని ధులు కేటాయించాలని గత మే 17వ తేదీన రాష్ట్ర ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపా మని ఎమ్మెల్యే తెలిపారు. దీం తో 52 పనులకు గాను రూ.15 కోట్లు మంజూరు చేస్తూ శని వా రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నిధులతో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, ము రికికాలువలు, బీటీ రోడ్ల నిర్మా ణంతో పాటు గాంధీ పార్క్ అ భివృద్ధి పనులు చేపట్టనున్న ట్లు తెలిపారు. ఈ నిధులను మున్సిపాలిటీలో ప్రాథమిక స దు పాయాల అభివృద్ధి కోసం వినియోగించనున్నట్లు పేర్కొ న్నారు. పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన రా ష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధ న్యవాదాలు తెలిపారు.





# బజార్ హత్నూర్ ప్రభుత్వ కళాశాలను తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ జాదవ్ గణేష్ కుమార్.

**బజార్ హత్నూర్, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** బజర్హత్నూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి జాదవ్ గణేష్ కుమార్ శనివారం రోజు ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులను, సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని,మంచి ఫలితాలను సాధించాలని సూచనలు ఇచ్చారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం అయి మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కళా శాల అభివృధికి పాటు పడాలన్నారు. అంతేకాకుండా సైన్స్ విద్యార్థులకు ప్రాక్టీకల్స్ సకాలంలో చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. సునీల్ కుమార్, డీఐఈఓ ఆఫీస్ సూపరింటెండెంట్ మొహసీన్,కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం విషమం

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కి రాల ప్రేమ్ సాగర్ రావు ఆరో గ్యం విషమం గా ఉన్నట్లుతెలు స్తోంది. ప్రేమ్ సాగర్ రావు క్యా న్సర్ బారిన పడి గత కొద్ది రో జులుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. అయితే అక్కడ కూడా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కి రా ల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మె రుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆయనను కోయంబ త్తూర్ కు తరలించారు. ఎమ్మె ల్యే ఆరోగ్యం పై కుటుంబ స భ్యులు, పార్టీ కార్యకర్తలు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు.

